రాజు వచ్చినాడో ఓహొఓహో..చిన రాజు వచ్చినాడూ ఓహొఓహో..

ఆహా వస్తూ వస్తూ పండగ తెచ్చినాడో వూరు వాడ గడపల్లోన పున్నమి పంచినాడో || రాజు వచ్చినాడో ||

శ్రీ శ్రీ శ్రీ రాజా వాసి రెడ్డి నువు విసిలేస్తే ఆంధ్ర సోడా బుడ్డి ||2||

నీ హృదయాలలో సింహాసనము మీ అభిమానమే మని కిరీటము

మీ ఆశీస్సులే నా ఐశ్వర్యము మీ కనుచూపులే కీర్తి ప్రకాశము

మీరంతా నాబలమై నాబలగమై వుండగా సంతోషమనే సామ్రాజ్యానికి రాజాధి రాజు నేనేగా..

వాసిరెడ్డి వంశానికి మూలం తారక సింహుడు

ఆ తారక సింహుని తనయుడైన మన విక్రమ సింహుని కడుపున పుట్టిన

ప్రతాప సింహుని ఇంట్లో వెలిసిన సూర్య సింహుడే

సూర్య సింహుని వంశం నిలిపిన రుద్ర సింహుని అంశను మోసిన వీరసింహుని వారసుడై

వాసిరెడ్డి విజయ ధ్వని శ్రీ సింహ || రాజు వచ్చినాడో ||

తాతయ్య కోరిన మనవడు నేనై తోబుట్టువులడిగిన తమ్ముడు నేనై

అందరి ప్రాణం ఒక్కడు కాగా ఒక్కడి కోసం అందరు రాగా

ఏడేడు జన్మలు మీకంకితం చేయనా

శ్రీ శ్రీ శ్రీ రాజా వాసి రెడ్డి నువ్వు విసిలేస్తే ఆంధ్ర సోడా బుడ్డి ||2||



Contributed By: Narayana Swamy

www.telugulyrics.org